సీఎం సభకు పోటెత్తిన జనం

పామర్రులో శుక్రవారం జరిగిన విద్యా దీవెన సభకు జనం పోటెత్తారు. నియోజకవర్గం నుంచే కాకుండా జిల్లా నలుమూలల నుంచి అధిక సంఖ్యలో వైఎస్సార్ సీపీ అభిమానులు, విద్యార్థులు హాజరయ్యారు. హెలీప్యాడ్ నుంచి సభా వేదికకు రోడ్డుషోలో బయలుదేరిన సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజలు నీరాజనాలు పలికారు. జై జగన్, జైజై జగన్ అనే నినాదాలతో పామర్రు మార్మోగింది. దారి పొడవునా ప్రజలు సీఎంపై పూల వర్షం కురిపించారు. సీఎం జగన్ ప్రజలకు అభివాదం చేస్తూ సభా స్థలికి చేరుకున్నారు.





పామర్రులో విద్యాదీవెన సభకు వస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై పూల వర్షం కురిపిస్తున్న జనం. సీఎంను చూసి కేరింతలు కొడుతున్న యువత



మాట్లాడుతున్న ఎమ్మెల్యే అనిల్‌కుమార్

పామర్రు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పామర్రులో విద్యా దీవెన కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు శుక్రవారం విచ్చేశారు. దీంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, వైఎస్సార్ సీపీ శ్రేణులు అధిక సంఖ్యలో తరలిరావడంతో రహదారులు జన సంద్రంగా మారాయి. పామర్రు, తోట్లవల్లూరు, పమిడిముక్కల, మొవ్వ, పెదపారుపూడి మండలాల నుంచే కాకుండా జిల్లాలోని మిగిలిన నియోజకవర్గాల నుంచి కూడా అభిమానులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. విద్యాదీవెన పథకం విద్యార్థులకు సంబంధించినది కావడంతో విజయవాడ, మచిలీపట్నం, గుడివాడ, గుడ్లవల్లూరు, పామర్రు తదితర గ్రామాల నుంచి వేలాదిగా విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. సభాస్థలిలో ఏర్పాటు చేసిన గ్యాలరీలన్నీ విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో నిండిపోయాయి.

ఘన స్వాగతం

సీఎం వైఎస్ జగనమోహన్ రెడ్డికి తొలుత మంత్రులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు ఘనంగా స్వాగతం పలికారు. విద్యార్థుల తల్లుల ఖాతాలలో మొత్తం రూ.708.68 కోట్లను బటన్ నొక్కి ఆయా అకౌంట్లలో నేరుగా సీఎం జమ చేశారు.

రోడ్‌షోకు విశేష స్పందన

జగనన్న విద్యా దీవెన పథక ప్రారంభోత్సవానికి పామర్రుకు వచ్చిన సీఎం జగన్‌మోహన్‌రెడ్డి హెలీప్యాడ్ నుంచి బహిరంగ సభకు నిర్వహించిన రోడ్ షోకు విశేష స్పందన లభించింది. రహదారి వెంబడి సీఎం కాన్వాయ్‌కు రహదారి ఇరుపక్కల నుంచి ప్రజలు పూలవర్షం కురిపించారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకు అభివాదం చేసుకుంటూ ముందుకు సాగారు. కార్యక్రమంలో రాష్ట్ర గృహనిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్, రాష్ట్ర విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ ఎం.విక్టర్, కృష్ణా జెడ్పీ చైర్మన్ ఉప్పాల హారిక, కలెక్టర్ పి.రాజాబాబు, ఎస్పీ అద్నాన్ నయిమ్ అస్మి, రాజ్యసభ సభ్యుడు ఆళ్ల అయోధ్యరామిరెడ్డి, ఎమ్మెల్సీలు మొండితోక అరుణ్‌కుమార్, జయమంగళ వెంకటరమణ, టీ కల్పలత, పోతుల సునీత, పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్, గుడివాడ, మచిలీపట్నం ఎమ్మెల్యేలు కొడాలి శ్రీవెంకటేశ్వర రావు(నాని), పేర్ని వెంకట్రామయ్య(నాని), ముడా చైర్‌పర్సన్ బొర్రా దుర్గా నాగ భవాని, ఏపీఎస్ఆర్టీసీ జోనల్ చైర్మన్ పిన్నింటి మహేష్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జమల పూర్ణమ్మ, మచిలీపట్నం నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జి పేర్ని కృష్ణమూర్తి(కిట్టుబాబు), పెడన నియోజకవర్గ ఇన్‌చార్జి ఉప్పాల రాము తదితరులు పాల్గొన్నారు.



వైఎస్సార్ సీపీ జెండాలు కట్టుకుని వస్తున్న అభిమాని



హెలీప్యాడ్ వద్ద సీఎం జగన్‌కు స్వాగతం పలుకుతున్న ఎమ్మెల్యే అనిల్‌కుమార్



'సిద్ధం' ప్లకార్డులతో సభకు వస్తున్న విద్యార్థులు



సీఎం వైఎస్ జగన్‌కు అభివాదం చేస్తున్న జనం

క్లుప్తంగా

వేంకటేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్‌గా రాంబాబు



గుడివాడ టౌన్: స్థానిక జగన్నాథపురం పాటిమీద వేంచేసి యున్న వేంకటేశ్వర స్వామి దేవస్థానం పాలకవర్గ నియామకం శుక్రవారం జరిగినట్లు ఆలయ ఈఓ నటరాజన్ షణ్ముగం ఒక ప్రకటనలో తెలిపారు. పాలకవర్గ అధ్యక్షుడిగా డొక్కు రాంబాబు, కార్యవర్గ సభ్యులుగా వంగపండు బ్రహ్మేశ్వరరావు(బ్రహ్మజీ), గుమ్మడి నాగేంద్ర, దొండపాటి కృష్ణారావు, మామిళ్లపల్లి రమ్యారెడ్డి, తాడిపత్రి సునీత, అంకెం ధనలక్ష్మి నియామకమైనట్లు పేర్కొన్నారు. శనివారం ఆలయ ప్రాంగణంలో ప్రమాణ స్వీకారం ఉంటుందని ఈఓ తెలిపారు

సోలార్ విద్యుత్ పథకాన్ని వినియోగించుకోండి

గుడివాడ టౌన్: కేంద్ర ప్రభుత్వం సబ్సిడీతో కూడిన సోలార్ విద్యుత్ ఫలకాల ఏర్పాటు పథకాన్ని ప్రతిఒక్కరూ వినియోగించుకోవాలని బీజేపీ మచిలీపట్నం పార్లమెంట్ కన్వీనర్ సూరే గాంధీ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి ఒక్కరికీ మూడు కిలోవాట్ల సౌరవిద్యుత్ ఏర్పాటు వరకు సబ్సిడీ సౌకర్యం ఉందని పేర్కొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండండి

గుడివాడ టౌన్(నందివాడ): సైబర్ నేరాలపై ఖాతాదారులు అప్రమత్తంగా ఉండాలని సెంటర్ ఫర్ ఫైనాన్షియల్ లిట్రసీ (సీఎస్ఎల్) ఇన్‌చార్జ్ ఎం.అజయ్‌కుమార్ అన్నారు. నందివాడ మండలం నందివాడలోని బ్యాంక్ ఆఫ్ బరోడాలో ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల్లో భాగంగా అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆదేశాల మేరకు ప్రజల్లో ఆర్థిక నేరాలపై అప్రమత్తత, ఆర్థిక అక్షరాస్యత తదితర అంశాలపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఏ ఒక్కరికీ ఓటీపీ, పాస్‌వర్డ్ గాని ఇవ్వరాదన్నారు. కార్యక్రమంలో బ్యాంక్ ఆఫ్ బరోడా మేనేజర్ అనిల్, గ్రామ ప్రముఖులు మలిరెడ్డి కృష్ణారెడ్డి, సరెళ్ల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

రోగులను ప్రేమతో పలకరించండి

కైకలూరు: ప్రభుత్వాస్పత్రులకు వచ్చే రోగులను వైద్యులు, సిబ్బంది ప్రేమతో పలకరించాలని ఎంపీపీ అడవి కృష్ణ చెప్పారు. కొల్లేటికోట పీహెచ్‌సీని అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు హోదాలో ఆయన శుక్రవారం పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్య, వైద్యానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రాధాన్యం కల్పిస్తున్నారన్నారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) కృషి ఫలితంగా వైఎస్సార్ హెల్త్ సెంటర్లు ఏర్పడ్డాయన్నారు. ఈ నెల 3న నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు

ముదినేపల్లి రూరల్: ఇంటర్మీడియేట్ ప్రథమ సంవత్సరం పరీక్షలు శుక్రవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈ పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షకు 129 మంది విద్యార్థులకు ఏడుగురు గైర్హాజరయ్యారని చీఫ్ సూపరింటెండెంట్ కే మూర్తి తెలిపారు. పరీక్షల సందర్భంగా ఎస్సై డి వెంకటకుమార్ పరీక్ష హాలు వద్ద బందోబస్తు ఏర్పాటు చేశారు.

అక్షరాస్యతపై అవగాహన

మండవల్లి: భవిష్యత్ ఆర్థికంగా స్థిరంగా నిలదొక్కుకునేందుకు విద్యార్థి దశ నుంచే ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన ఉండాలని స్థానిక ఇండియన్ బ్యాంక్ మేనేజర్ బొంతు దుర్గారావు, ఐక్య వేదిక జిల్లా కన్వీనర్ ఎల్ఎస్ భాస్కరరావు అన్నారు. మండలంలోని లోకుమూడి గరువు వికాస్ డిగ్రీ కళాశాలలో సెంటర్ ఫర్ ఫైనాన్షియల్ లిటరసీపై మండవల్లి ఆర్థిక అక్షరాస్యత కేంద్రం ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ టీవీ వెంకటేశ్వరరావు అధ్యక్షతన అవగాహన కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీఎం సురక్ష బీమా, జీవనజ్యోతి, బీమా యోజన తదితర పథకాలపై అవగాహన కల్పించారు.

ఈ-క్రాప్ నమోదు పూర్తి

మండవల్లి: మండలంలోని రబీలో మినుము పైరు సాగుచేసిన రైతుల వివరాలు, పంట నమోదు (ఈక్రాప్), ఈకేవైసీ ప్రక్రియ నమోదు చేయడం పూర్తయినట్లు ఏఓ షేక్ జరీనా పేర్కొన్నారు. మండలంలోని గ్రామ వ్యవసాయ సహాయకులకు శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ నెల 1వ తేదీ నుంచి 3వరకు ఈక్రాప్ చేసిన జాబితాను పెరికెగూడెం, లింగాల, కానుకొల్లు, అయ్యవారిరుద్రవరం, మండవల్లి, పుట్లచెరువులోని రైతు భరోసా కేంద్రాల వద్ద సామాజిక తనిఖీ చేశామని, రైతులు తమ వివరాలను సరిచూసుకోవాలని సూచించారు. అభ్యంతరాలుంటే లిఖిత పూర్వకంగా వీఏఏలకు ఫిర్యాదు అందజేయాలని తెలియజేశారు.

మేరీమాత ఉత్సవాలు

కలిదిండి: మేరీమాతను ఉత్సవాలు ఘనంగా శుక్రవారం ప్రారంభమయ్యాయి. మూడు రోజులు పాటు నిర్వహించే ఈ ఉత్సవాల్లో భక్తులు అధిక సంఖ్యలో మేరీమాతను దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటారు. తొలి రోజు కలిదిండిలో మేరీమాతను ఊరేగింపు నిర్వహించారు. బంటుమిల్లి ఫాదర్ యోహాన్ ఆధ్వర్యంలో మరియ మాత ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

'గుడ్ మార్నింగ్.. కైకలూరు'కు విశేష స్పందన



ప్రజా సమస్యలను తెలుసుకుంటున్న ఎమ్మెల్యే డీఎన్నార్



ఇస్త్రీ చేస్తున్న ఎమ్మెల్యే డీఎన్నార్

కైకలూరు: ప్రజా సమస్యలను తెలుసుకుని పరిష్కరించే దిశగా 'గుడ్ మార్నింగ్ కైకలూరు' పేరుతో ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) శుక్రవారం చేపట్టిన కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. ఉదయం ఆయన ఇంటి వద్ద నుంచి కార్యక్రమాన్ని అక్కడ నుంచే ప్రారంభించారు. ప్రతి ఇంటి వద్దకు వెళ్లి సమస్యలను అడిగారు. 10వ వార్డులో రామ్‌కుమార్ అనే విశ్రాంత ఉపాధ్యాయుడు డ్రైయిన్ సమస్య గురించి ఆయన వద్ద ప్రస్తావించారు. త్వరలో సమస్యను పరిష్కరిస్తామన్నారు. హోటల్ వద్ద దోశలు వేసి కార్యకర్తలను ఉత్సాహపర్చారు. అనంతరం ఇస్త్రీ బండి వ్యక్తితో మాట్లాడి ఇస్త్రీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో రికార్డు స్థాయిలో ఇంటి పట్టాలను పంపిణీ చేశామని చెప్పారు. రానున్న ఎన్నికల్లో తిరిగి వైఎస్సార్ సీపీకి పట్టం కట్టాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ అడవి కృష్ణ, జెడ్పీటీసీ సభ్యురాలు కురేళ్ల బేబీ, సర్పంచ్ దానం మేరీ నవరత్నకుమారి, వైస్ ఎంపీపీ మహమ్మద్ జహీర్, వైఎస్సార్ సీపీ నాయకులు అబ్దుల్ హమీద్, షేక్ రఫీ, నిమ్మలసాయి, దండే రవిప్రకాష్, జయమంగళ కాసులు, తులసి పూర్ణ, కొండరాజు, కన్నా రమేష్ పాల్గొన్నారు.

అర్హులందరికీ సామాజిక పింఛన్లు

ముదినేపల్లి రూరల్: మండలంలో అర్హులందరికీ పారదర్శకంగా సామాజిక పింఛన్లు అందిస్తున్నట్లు ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ అన్నారు. మండలంలోని పేరూరుకు చెందిన వీర్ల వెంకటరత్నం కిడ్నీ వ్యాధితో బాధపడుతూ డయాలసిస్ చేయించుకుంటున్నారు. ఇటీవల గ్రామానికి వచ్చిన స్థానిక ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్)కు వెంకటరత్నం తన పరిస్థితిని వివరించి పింఛను మంజూరు చేయించాలని కోరారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో మాట్లాడి వెంటనే పింఛను మంజూరు చేయించారు. ఈ పింఛనను ఎంపీపీ శుక్రవారం వెంకటరత్నం నివాసంలో అందజేశారు. వెంకటరత్నానికి ప్రతి నెలా రూ.10 వేలు పింఛను అందుతుందని తెలిపారు. పింఛనుతో పాటు ఎంపీపీ, వైఎస్సార్ సీపీ నాయకులు కొంత ఆర్థిక సాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో స్థానిక సొసైటీ అధ్యక్షుడు సోమా సత్యనారాయణ, కలిదిండి ఏఎంసీ వైస్‌చైర్మన్ బత్తిన కిషోర్ పాల్గొన్నారు.



పేరూరులో కిడ్నీ వ్యాధిగ్రస్తుడికి పింఛను అందిస్తున్న ఎంపీపీ, తదితరులు

ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ

ముదినేపల్లి రూరల్: మండలంలోని పెదపాలపర్రు, ముదినేపల్లి, వడాలి సచివాలయల పరిధిలో ఆరోగ్యశ్రీ కార్డులను వైద్య సిబ్బందికి శుక్రవారం అందజేశారు. ఇన్‌చార్జి ఎంపీడీఓ కె రమణరావు ఆయా సచివాలయాలను సందర్శించి వైద్య సిబ్బందితో మాట్లాడారు. ప్రతి సచివాలయ పరిధిలో వారం వ్యవధిలో నూరు శాతం ఆరోగ్యశ్రీ కార్డులు అందజేసే ప్రక్రియను పూర్తి చేయాలన్నారు.

ఇంజినీరింగ్ కళాశాలకు నాక్ ఎ-గ్రేడ్

గుడివాడ టౌన్: స్థానిక వీకేఆర్, వీఎన్‌బీ అండ్ ఏజీకే ఇంజినీరింగ్ కళాశాల నాక్ గుర్తింపులో ఎ-గ్రేడ్ వచ్చినట్లు ప్రిన్సిపాల్ ఎస్‌హెచ్‌వీ ప్రసాదరావు తెలిపారు. కళాశాల ఆడిటోరియంలో ఎ-గ్రేడ్ సర్టిఫికెట్‌ను శుక్రవారంమీడియాకు ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఏడాది డిసెంబర్ 14, 15 తేదీలలో నేషనల్ ఎసెస్‌మెంట్ అండ్ అక్రిడేషన్ కౌన్సిల్(నాక్) బెంగళూరు ఆధ్వర్యంలో త్రిసభ్య కమిటీ కళాశాలలో నాణ్యతా ప్రమాణాలు, విద్యాబోధన, ప్రయోగశాలలు, విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు, గ్రంథాలయం తదితర వసతులు పరిశీలించిన అనంతరం కళాశాలకు ఎ-గ్రేడ్ ఇచ్చారని పేర్కొన్నారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ వేములపల్లి కోదండరామయ్య, డైరెక్టర్ బి.కల్యాణ్‌కుమార్ పాల్గొన్నారు.

కమ్యూనిటీ హాలు నిర్మాణానికి స్థల పత్రాలు



కైకలూరు: విశ్వబ్రాహ్మణ సంఘ సభ్యుల కమ్యూనిటీ హాలు నిర్మాణానికి అవసరమైన స్థల పత్రాలను ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) కుమారుడు వినయ్ స్థానిక వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో శుక్రవారం అందించారు. ముఖ్య అతిథి వినయ్ మాట్లాడుతూ కైకలూరు వైఎస్సార్ గ్రీన్ విలేజ్‌లో మూడు వేల మందికి పైబడి ఇంటి స్థలాలను కేటాయించామన్నారు. నియోజకవర్గ సంఘ అధ్యక్షుడు తుపాకుల సోమాచారి, పశ్చిమగోదావరి జిల్లా స్వర్ణకార సంఘ అధ్యక్షుడు పట్నాల శేషగిరిరావు, నాయకులు జనార్దన్, పవన్ కుమార్, కత్రి మోజేష్‌కుమార్, దివిలి బ్రహ్మం, నాలుగు మండలాల సంఘ సభ్యులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సొంత ఇళ్లు

ఎమ్మెల్యే కొడాలి నాని



ఇళ్ల స్థలాల పట్టాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కొడాలి నాని

గుడివాడ టౌన్(నందివాడ): అర్హులైన ప్రతి ఒక్కరూ సొంత ఇల్లు కలిగి ఉండాలనేది ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహనరెడ్డి ఆశయం అని గుడివాడ ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) అన్నారు. గురువారం రాత్రి నందివాడ మండలం తమిరిశ గ్రామంలో జగనన్న కాలనీ లబ్ధిదారులకు ఇళ్లస్థలాలకు సంబంధించిన రిజిస్టర్ పట్టాలను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నందివాడ మండలంలో 1,450 మంది లబ్ధిదారులకు రిజిస్టర్ పట్టాలు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఒక్క తమిరిశ గ్రామంలోనే 302 మంది లబ్ధిదారులకు రిజిస్టర్ ఇళ్లపట్టాలు అందజేసినట్లు పేర్కొన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రజల మనస్సు దోచుకున్న నాయకుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని అన్నారు. ఇచ్చిన హామీలను తుంగలోతొక్కి ఇక పరిపాలనలోకి వస్తే ఏదో చేస్తామని కబుర్లు చెప్పే నాయకుల మాట ప్రజలు నమ్మి మోసపోవద్దన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తప్పిట ధనలక్ష్మి, ఎంపీపీ పెయ్యల ఆదాం, ఎంపీటీసీ సభ్యుడు పిళ్లా మాణిక్యం, వైఎస్సార్ సీపీ నాయకులు దుక్కిపాటి శశిభూషన్, గుడివాడ పట్టణ అధ్యక్షుడు గొర్ల శ్రీను, రూరల్ మండల అధ్యక్షుడు మట్టా జాన్‌విక్టర్, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కొండపల్లి కుమార్‌రెడ్డి, నాయకులు తప్పిట సాలోమాన్, కందుల నాగరాజు, కె. శ్రీకృష్ణ, ఎం.నాగరాజు, గంటా సురేష్ పాల్గొన్నారు.

సీఎం సభకు స్వచ్ఛందంగా తరలిన అభిమానులు

గుడివాడరూరల్: పామర్రులో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శుక్రవారం ప్రారంభించిన జగనన్న విద్యాదీవెన కార్యక్రమానికి గుడివాడ మండలం నుంచి వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, అభిమానులు స్వచ్ఛందగా తరలివెళ్లినట్లు మండల వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు మట్టా జాన్‌విక్టర్ పేర్కొన్నారు. మండలంలోని లింగవరం గ్రామం నుంచి సీఎం సభకు వెళ్తున్న ర్యాలీని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో మార్కెట్‌యార్డ్ చైర్‌పర్సన్ మట్టా నాగమణివిక్టర్, ఎంపీపీ గద్దే పుష్పరాణి, జెడ్పీటీసీ సభ్యుడు గోళ్ల రామకృష్ణ పాల్గొన్నారు.

తోట్లవల్లూరులో..

తోట్లవల్లూరు: పామర్రులో జరిగిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సభకు మండల వ్యాప్తంగా ప్రజలు శుక్రవారం స్వచ్ఛందంగా తరలివెళ్లారు. తరలివెళ్లిన వారిలో వైఎస్సార్ సీపీ శ్రేణులు, అభిమానులతోపాటు ఎంపీపీ ఈడ్పుగంటి రాజామణి, జెడ్పీటీసీ సభ్యుడు జొన్నల రామ్మోహన్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు కళ్లం వెంకటేశ్వరరెడ్డి, పంచాయతీరాజ్ జిల్లా కన్వీనర్ మోర్ల రామచంద్రరావు, మండల సచివాలయ కన్వీనర్ నడకుదురు రాజేంద్ర, డీసీఎంఎస్ డైరెక్టర్ కిలారం శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీలు కళ్లం శివారెడ్డి, మెల్లంపల్లి వెంకటేశ్వరరావు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు తదితరులు ఉన్నారు.



రొయ్యూరు నుంచి బస్సును ప్రారంభిస్తున్న నాయకులు

ప్రతిపక్షాలకు గుణపాఠం చెబుదాం

ముదినేపల్లి రూరల్: సంక్షేమ పథకాలతో ప్రజారంజక పాలన చేస్తున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డిపై అసత్య ప్రచారాలకు పాల్పడుతున్న ప్రతిపక్షాలకు రాబోయే ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) అన్నారు. మండలంలోని చేవూరు, సింగరాయపాలెం, శ్రీహరిపురం గ్రామాల్లో ఆయన ప్రజాశీర్వాదయాత్ర పేరుతో రాబోయే సార్వత్రిక ఎన్నికల ప్రచారాన్ని శుక్రవారం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ తరపున ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనతో పాటు ఏలూరు ఎంపీ అభ్యర్థిగా పోటీలో ఉన్న కారుమూరి సునీల్‌కుమార్ యాదవ్‌కు అఖండ విజయాన్ని అందించాలని కోరారు. తొలుత భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఎంపీపీ సత్యనారాయణ, జెడ్పీటీసీ సభ్యురాలు వెంకటేశ్వరమ్మ, హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ సంధ్య, వైస్ ఎంపీపీ సునీత పాల్గొన్నారు.



ఎమ్మెల్యేకు హారతులిస్తున్న మహిళ

రుద్రభూమి అభివృద్ధి పనులు పూర్తి



రుద్రభూమిలో ప్రజలు వేచి ఉండు గది



నిష్క్రమణ ద్వారం



ధ్యానముద్రలో ఉన్న శివుడి విగ్రహం

నేడు ప్రారంభించనున్న ఎమ్మెల్యే డీఎన్నార్

కైకలూరు: కైకలూరులో పెరిగిన జనాభాకు అనుగుణంగా హిందూ శ్మశాన వాటిక లేకపోవడంతో దశాబ్దాలుగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) ఆదేశాలతో ఆయన కుమారుడు శ్యామ్ ఫణికుమార్ ఆధ్వర్యంలో ప్రజల విరాళాలతో వైఎస్సార్ నగర్‌లో శివారున ఎకరం 20 సెంట్లలో సుందరమైన రుద్రభూమి (హిందూ శ్మశాన వాటిక)ను రూ.3.20 కోట్లతో నిర్మించారు. శనివారం ఉదయం 8 గంటలకు రుద్రభూమిని ప్రజలకు అంకితం చేయనున్నారు. ఎమ్మెల్యే ఆదేశాలతో కమిటీ సభ్యులు పలు జిల్లాల్లో రుద్రభూమి నిర్మాణాలను పరిశీలించి తుది రూపం ఇచ్చారు. రుద్రభూమిలో ప్రారంభ, నిష్క్రమణ రెండు ప్రవేశ ద్వారాలు, ధ్యాన నిద్రలో పెద్ద శివుడి విగ్రహం, వాచ్‌మన్, జనరేటర్ బిల్డింగ్, దహన సంస్కారాల మండపం, వెయిటింగ్ హాలు, అఖరి మజిలీ మండపం, మార్చురీ, అస్తికలు భద్రపరుచు లాకర్, వెహికల్ పార్కింగ్ బిల్డింగ్, ఆఫీస్ బిల్డింగ్, దహన కట్టెల స్టోరేజీ ట్యాంక్, పార్కు వంటివి ఏర్పాటు చేశారు. నేరుగా వాహనాలు రుద్రభూమి చేరడానికి సీసీ రోడ్లను నిర్మించారు.

దాతల విరాళాలతో అభివృద్ధి

ఎమ్మెల్యే డీఎన్నార్ ఆదేశాలతో ఆయన కుమారుడు శ్యామ్ ఫణికుమార్ రుద్రభూమి నిర్మాణ కమిటీని ఏర్పాటు చేసి నిరంతరం పనులను పర్యవేక్షించారు. కమిటీ సభ్యులుగా జంపన రామలింగరాజు, పునుకొల్లు వెంకటరమణ, నడింపల్లి మూర్తిరాజు, పంజా రామారావు, ఇందుకూరి వెంకటరాజు, తెలగంశెట్టి శ్రీనివాసరావు, నాగనబోయిన వెంకట శ్రీనివాసరావు, అడవి వెంకటకృష్ణ మోహన్, తానా ప్రసాద్, తుపాకుల సోమచారి, గుర్రం రాంబాబు, కొనిజేటి వెంకటేశ్వరరావు, బూరుబోయిన మోహనరావు, పాత్తూరి వెంకట నరసింహరాజు, బోయిన రామకృష్ణ, కురేళ్ళ మురళీకృష్ణ, బుర్ల సత్యనారాయణ, నాగిరెడ్డి కొండ, దానం మేరీ నవరత్న కుమారి, దూలం వీర శ్యామ్ ఫణికుమార్ ఉన్నారు.

అన్ని వసతులు



రుద్రభూమి దహన సంస్కారాల నిమిత్తం వచ్చే ప్రజలకు అన్ని వసతులు కల్పించాం. ఎకరం 20 సెంట్లలో రుద్రభూమి నిర్మించాం. మరో 1.5 ఎకరాల స్థలం కర్మ ఖాండలకు ఏర్పాట్లు చేస్తున్నాం. నిర్మాణ రూపకర్త ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) ఆదేశాలతో పనులను పూర్తి చేశాం. దాతల సహకారానికి కృతజ్ఞతలు.

– దూలం వీర శ్యామ్ ఫణికుమార్, కైకలూరు

- ట్రాఫిక్ ట్రాలీలు అందజేత

కలిదిండి: కలిదిండిలో ట్రాఫిక్ నియంత్రణ నిమిత్తం పోలీస్‌స్టేషన్‌కు నాలుగు ట్రాఫిక్ ట్రాలీలను డీఎస్పీ శ్రీనివాసులు ఆధ్వర్యంలో అందజేసినట్లు మానవతా సంస్థ అధ్యక్షుడు, గురవాయపాలెం ఎంపీటీసీ సభ్యుడు సత్యనారాయణ శుక్రవారం తెలిపారు. డీఎస్పీ మాట్లాడుతూ మానవతా సంస్థ సభ్యులు ట్రాఫిక్ నియంత్రణ కోసం చేస్తున్న సహాయానికి కతజ్ఞతలు తెలిపారు.